క్లుప్తంగా

దళితవాడల అభివృద్ధికి కృషి

తాళ్లపూడి: దళిత వాడల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ అన్నారు. అన్నదేవరపేటలో మంగళవారం ఇందిరమ్మపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోశిన శ్రీలేఖ మాట్లాడుతూ గ్రామంలో రూ.40 లక్షల జెడ్పీ నిధులతో ఇందిరమ్మపేటలో సీసీ రోడ్ల పనులు చేస్తున్నామన్నారు. ఇంకా కొన్ని రోడ్లను జెడ్పీ నిధుల నుంచి మరో రూ.35 లక్షలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. సర్పంచ్ ఏలిపే సుధారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు పోసిన శ్రీకృష్ణ దేవరాయలు, పిట్టా శ్రీను, నాగమాధవి, ఎంపీటీసీ నూతంగి కుమారి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ



కంప్యూటర్‌ని అందజేస్తున్న దృశ్యం

నల్లజర్ల: పోతవరం హైస్కూల్‌లో 1991–92 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థి విజయ భూషణం పాఠశాలకు కంప్యూటర్ అందజేశారు. అతను ప్రస్తుతం ఏపీ జెన్‌కోలో ఏడీఈగా పనిచేస్తున్నాడు. పాఠశాలకు రూ.30వేలు విలువ చేసే కంప్యూటర్ ప్రింటర్, ఇతర సామగ్రిని ఇన్‌చార్జి హెచ్‌ఎం జె.సత్యనారాయణకు అందజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలసుబ్రమణ్యం, మోహన్‌రాజు, పీడీ వెంకటేశ్వరావు, ప్రభావతి, కొండ్రు సత్యం, పక్రుద్దీన్ ఆలీఅహమ్మద్, సీఆర్‌పీ శ్రీను పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన

నల్లజర్ల: బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కల్పిస్తున్న భద్రతలపై ప్రతి తల్లిదండ్రులు తెలుసుకోవాలని బాలల పరిరక్షణ విభాగం పీఓ జి.క్రాంతిలాల్ అన్నారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బాలలపై జరుగుతున్న శారీరక, మానసిక లైంగిక నిర్లక్ష్య పూరితమైన వేధింపులు, పోక్సో చట్టం 2012 గురించి, బాలల అక్రమ రవాణా అంశాలపై క్రాంతిలాల్ వివరించారు. డీఆర్‌డీఏ హెచ్‌డీ ఏపీఎం ఎ.నాగలక్ష్మి, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, మండలసమైఖ్య నాయకులు, సీసీలు, బాలల హక్కుల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ వి.శిరీషా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



గోపాలపురంలో స్ట్రాంగ్ పరిశీలిస్తున్న సీఐ బాల సురేష్

గోపాలపురం: సార్వత్రిక ఎన్నికలకు సర్వ సిద్ధం చేస్తున్నట్లు దేవరపల్లి సీఐ కె.బాలసురేష్ చెప్పారు. మంగళవారం గోపాలపురం బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించారు. ఎన్నిలక సజావుగా జరిపించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై కర్రి సతీష్‌కుమార్ ఉన్నారు.

గిట్టుబాటు ధరే లక్ష్యం

పెరవలి: పాడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించటంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న పాలవెల్లువ కార్యక్రమం చేపట్టిందని డీఆర్‌డీఏ పీడీ మూర్తి తెలిపారు. పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారం, కానూరు గ్రామాల్లో ఆయన పర్యటించి రైతులతో ముఖాముఖి చర్చలు నిర్వహించారు. జేడీ యానిమల్ హస్బెండ్రీ జి.రాధాకృష్ణ, డీసీసీబీ కోఆపరేటివ్ బ్యాంకు డిప్యూటీ రిజిష్టర్ రవికాంత్, ఎంపీడీఓ కె.హిమ మహేశ్వరి, ఏపీఎం నాగరాజు, సల్మా తదితరులు పాల్గొన్నారు.

సాయుధ బలగాల కవాతు

పెరవలి: ప్రతిఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పెరవలి ఎస్‌ఐ ఏజీఎస్ మూర్తి తెలిపారు. మండలంలోని ఖండవల్లి, పిట్టల వేమవరం గ్రామాల్లో మంగళవారం సీఆర్‌పీఎఫ్ దళాలతో కవాత్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ దళాలు 60 మంది పాల్గొన్నారు.



పెద్దేవంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న నాయకులు



కోరుమామిడిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న వరుణ్‌సాయి, పల్లారావు, పార్టీ నాయకులు



కోరుమామిడిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పెరవలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న ఎంపీపీ ప్రసాద్, సత్యనారాయణ



వేలివెన్నులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య

వచ్చే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేద్దాం

- మున్సిపల్ ఛైర్ పర్సన్ బావన రత్నకుమారి
- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కొవ్వూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పని చేయాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ బావన రత్నకుమారి పేర్కొన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం మెరకవీధి, మెయిన్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిని చేయడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ కోరారు. మాజీ ఏఎంసీ చైర్మన్లు బండి పట్టాభిరామారావు, వల్లభశెట్టి శ్రీనివాస్‌లు, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, కాకర్ల వెంకటేశ్వరరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, దొమ్మేరు పీఏసీఎస్ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, మాజీ అధ్యక్షుడు ముదునూరి నాగరాజు, చాగల్లు మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు జుట్టా ఏడుకొండలు, పట్టణ పార్టీ గౌరవ అధ్యక్షుడు నగ్గళ్ల పాటి శ్రీనివాస్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శేష సాయి, నాగేశ్వరరావు, కవలపల్లి పీఏసీ ఎస్ అధ్యక్షుడు శివ, సూర్యప్రకాశ రావు, పట్టణ యూత్ అధ్యక్షుడు వాసు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి మండలంలో...

తాళ్లపూడి: మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి, నివాళులు అర్పించారు. సర్పంచ్ తిరిగిపల్లి వెంకటరావు, పార్టీ నాయకులు తోట రామకృష్ణ, మైలవరపు రాధాకృష్ణ, బట్టు సుబ్బారావు, కోడి గంగారావు, లంక సత్యనారాయణ, పోచవరంలో మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నిడదవోలు మండలంలో...

నిడదవోలు రూరల్: మండలంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు పాల్గొన్నారు. కోరుమామిడి గామంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, సొసైటీ అధ్యక్షుడు వింతా గంగాధర్‌రెడ్డి, నాయకులు కానుబోయిన శేషు, రాపాక వెంకట్రావు, తిరుమళ్ల దుర్గారావు, కాపకాయల సూర్యానారాయణ, కాల్దారి శ్రీను, మానుకొండ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న పార్టీ నేతలు

పెరవలి మండలంలో...

పెరవలి: వైఎస్సార్‌సీపీ ఏర్పడి 13 ఏళ్లు పూర్తయి 14 ఏటలో అడుగు పెట్టిందని, పార్టీ ఆవిర్భావం నుంచి జనంలోనే ఉండి అధికారం వచ్చిన తరువాత పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ పేర్కొన్నారు. పెరవలిలో మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరమళ్ల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజనీ, గండేపల్లి రామకృష్ణ, సూర్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో...

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్ను గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి శరత్‌బాబు పూలమాలలు వేశారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోశారు సత్యనారాయణ, మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్ధరాజు, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణబ్రహ్మానందం, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లజర్లలో..

నల్లజర్ల: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని చీపురుగూడెం శివారు తిమ్మన్నపాలెంలో మంగళవారం నిర్వహించారు. ఆగ్రామ నాయకుడు పదిలం సుబ్బారావు,ఉపసర్పంచ్ రాచగర్ల వెంకటరామారావులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండుబోయిన ఏడుకొండలు, దూళిపాళ కిషోర్, పదిలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పార్టీ పతాకాల ఆవిష్కరణ

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని దేవరపల్లి మండలంలో పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామగ్రామన పార్టీ పతాకాలను ఆవిష్కరించి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేవరపల్లి బస్టాండ్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, సర్పంచ్ కడిమి వీరకుమారి, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కృష్ణంపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీటీసీ సభ్యుడు సత్తి జగదీశ్వరరెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పల్లంట్లలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, మండల పార్టీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి పూలామాల వేసి నివాళులు అర్పించారు. దుద్దుకూరులో సర్పంచ్ బొంతా నాగమణి, సొసైటీ అధ్యక్షుడు కాండ్రు రామకృష్ణ పలువురు నాయకులు వేడుకలు నిర్వహించారు. త్యాజంపూడిలో సర్పంచ్ కుసులూరి స్వరూపరాణి, ఉపసర్పంచ్ వెంకటసతీష్, మండల రైతు విభాగం అధ్యక్షుడు వెంకటరత్నారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చాగల్లు: మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పార్టీ నాయకులు ఆత్కూరి కృష్ణ, వెంకటేశ్వరరావు, సింహాద్రి, సుబ్బారావు, వెంకటరావు, శ్రీను, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

గోపాలపురం: మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గోపాలపురంలో కూసం రామమోహన్‌రెడ్డి ఇంటి వద్ద ఉన్న పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, మండల పార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, పార్టీ నాయకులు ముల్లంగిశ్రీనివాసరెడ్డి, వెలగా శ్రీరామమూర్తి, కప్పల వరలక్ష్మి, సర్పంచ్ పైడి శిరీష,పోతుల అప్పిరెడ్డి,గెల్లా వెంకటశ్రీను మండల వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పల్లంట్లలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, పార్టీ శ్రేణులు



తిమ్మన్నపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పిస్తున్న కార్యకర్తలు



గోపాలపురం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



బ్రాహ్మణగూడెంలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

టీడీపీలో రగులుతున్న అసమ్మతి సెగలు

- ఉమ్మడి అభ్యర్థి దుర్గేష్‌కు చుక్కెదురు
- టీడీపీ అధిష్టాన నిర్ణయంతో భగ్గుమంటున్న తమ్ముళ్లు
- దుర్గేష్ ర్యాలీలో కనిపించని టీడీపీ కేడర్

నిడదవోలు: టీడీపీ, జనసేన పొత్తు ప్రకంపనలు నిడదవోలు నియోజకర్గంలో కాకరేపుతున్నాయి. ఏళ్ల తరబడి పార్టీ కోసం పని చేసిన ప్రస్తుత నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగులపల్లి శేషారావుకు టీడీపీ అధినేత చంద్రబాబు హ్యాండిచ్చారు. చంద్రబాబు టీడీపీ ఇన్‌చార్జిలకు ఫోన్ చేసి జనసేన పార్టీకి పనిచేయండని చెప్పడంతో రాజకీయ దుమారం రేగింది. టీడీపీ కేడర్‌లో అసమ్మతి సెగలు ఇంకా రగులుతునే ఉన్నాయి. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షుడు కందుల దుర్గేష్‌ను నిడదవోలు ఉమ్మడి అభ్యర్థిగా అధిష్టానం అధికారికంగా ప్రకటించడంతో మంగళవారం మంచి రోజు కావడంతో దుర్గేష్ మొదటిసారిగా నిడదవోలు వచ్చారు. మండలంలో విజ్జేశ్వరం గ్రామంలో శివాలయంలో పూజలు చేసి స్వాగత ర్యాలీని నిర్వహించారు. నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాల నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అయితే టీడీపీ నాయకులు గానీ, కార్యకర్తలు గానీ దుర్గేష్ ర్యాలీకి రాలేదు. శేషారావుకి టికెట్ దగ్గక పోవడం టీడీపీ క్యాడర్ జీర్ణించుకోలేపోతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరికి డిమాండ్‌కు తలొగ్గిన అధిష్టానం నిడదవోలు టీడీపీ టికెట్ విషయంలో మెండి చేయి చూపించారని టీడీపీ శ్రేణులు భగ్గుమంటున్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావుని ఉమ్మడి అభ్యర్థిగా అదిష్టానం ప్రకటించాలని ఇటీవల ధర్నాలు, పాదయాత్రలు, కొవ్వొత్తుల ర్యాలీలు చేపట్టిన డీడీపీ కేడర్ నిమ్మకుండిపోవడంతో అసలేం జరుగుతోందని టీడీపీ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. 2019లో ఎన్నికల్లో నిడదవోలు సీటు కోసం టీడీపీ అధిష్టానంపై పోరాటం చేశామన్నారు. మళ్లీ వచ్చే ఎన్నికలకు అధిష్టానంపై పోరాటం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు నాయకులు చంద్రబాబు తీరును తప్పుపడతున్నారు. ఇదిలా ఉంటే టీడీపీ పొత్తు ధర్మాన్ని పాటించడం లేదంటూ జనసైనికులు గుర్రుగా ఉన్నారు.



ఉమ్మడి అభ్యర్థి దుర్గేష్ స్వాగత ర్యాలీలో కానరాని టీడీపీ నాయకులు, కార్యకర్తలు

పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

చాగల్లు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు సమన్వయంతో సైనికుల్లా పని చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌చార్జి తలారి వెంకట్రావు అన్నారు. చాగల్లు శ్రీ కృష్ణదేవరాయ కల్యాణ మండపంలో మంగళవారం మండల బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, మరోసారి వైఎస్సార్ సీపీ అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. బూత్ కమిటీ సభ్యులు తమ పరిధిలోని ఓటర్లు గమనించుకోవాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించాలని సూచించారు. ఎన్నికలకు అంతా సన్నద్ధం కావాలని అన్నారు. మండల వైఎస్సార్ సీపీ గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు జుట్ట కొండలరావు, చెల్లింకుల దుర్గమల్లేశ్వరావు, గెడా శ్యామ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



బూత్ కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

ఘనంగా మహిళా దినోత్సవం

కొవ్వూరు: అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో రాజరాజేశ్వరీ నగర్‌లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈమని మల్లిక మాట్లాడుతూ మహిళలను చిన్నచూపు చూస్తూ అత్యాచారాలు, అవమానకర దాడులు, హత్యలు చేస్తున్నారని ఆరోపించారు.రాజ్యాంగంలో ఆర్టికల్ 14, 21 ప్రకారం మహిళలకు స్వేచ్ఛ సమానత్వం పూర్తి స్థాయిలో లభించడం లేదన్నారు. సాయి పుష్ప, మణి కుమారి, మార్తా, రమా, హేమ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- లంక రైతులకు పట్టాల పంపిణీ

పెరవలి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పేర్కొన్నారు. గోదావరి లంకల్లో సిక్లాస్ భూములకు 10 ఏళ్ల తరవాత పట్టాలు ఇచ్చేందుకు సీఎం జగన్ సాహసోపేతమైన నిర్ణయంతో లంక రైతులకు మేలు జరిగిందన్నారు. కాకరపర్రులో మంగళవారం లంక భూములకు లీజు పట్టాలు 199 మంది రైతులకు అందజేశారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు వీరమళ్ల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



కాకరపర్రులో సి క్లాస్ పట్టాలు పొందిన లంక రైతులతో ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు

అధిక లోడుతో వెళుతున్న లారీపై కేసు

కొవ్వూరు: చిడిపి ఇసుక ర్యాంపు నుంచి ఏలూరు అధిక లోడుతో వెళుతున్న లారీపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం రాత్రి అధికలోడుతో వెళుతున్న లారీని అడిషనల్ ఎస్పీ పి.సోమశేఖర్ ఆధ్వర్యంలో బిల్లులు తనిఖీ చేశామ న్నారు. తీసుకున్న బిల్లు కంటే అదనపు లోడు ఉండడంతో లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఎస్‌ఈబీ అధికారులు వాస్తవంగా రెండు లారీలను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. అదనపు లోడుతో వెళుతున్న వాహనాన్ని సోమవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మరమ్మతులకు గురై ఆగిపోవడంతోనే కేసు నమోదు చేసినట్టు సమాచారం. ఎస్‌ఈబీ అధికారుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి.

గోదావరిలో దూకి యువకుడి గల్లంతు

కొవ్వూరు: రాజమహేంద్రవరం మల్లయ్యపేటకు చెందిన యువకుడు పంతాల వీరవెంకట శివ సత్యనారాయణ మంగళవారం మధ్యాహ్నం గోదావరి నదిలో దూకి గల్లంతయ్యారు. వడ్రంగి పనిచేసుకుంటూ జీవనం సాగించే సత్యనారాయణ సరైన ఉద్యోగం లేదని తరచూ బాధపడేవాడు. ఉదయం గుడికి వెళ్లి ఇంటికి వచ్చి 11 గంటలకు ఇంటర్వ్యూ ఉందని బయటికి వెళ్లాడు. ఎంతకీ రాకపోవడంతో అతని సోదరుడు, తల్లి ఫోన్ చేసినా లిఫ్ట చేయకపోవడంతో సోదరుడు దుర్గా ప్రసాద్ తన స్నేహితుడైన తోట శివరామకృష్ణ ఫోన్ ద్వారా సత్యనారాయణకి ఫోన్ చేశారు. ఆ సమయంలో వీడియో కాల్ ద్వారా మాట్లాడి గామన్ ఇండియా బ్రిడ్జి(నాలుగో వంతెన)పై 12 స్తంభం దగ్గర ఉన్నానని గోదావరి దూకేస్తానని చెప్పారు. దీంతో సోదరుడు, అతని స్నేహితుడు ఆటోలో వెంటనే బయలు దేరి వెళ్లేసరికి సత్యనారాయణ నదిలో దూకి గల్లంతైనట్లు ఫిర్యాదు చేశారు. నదిలో ఎంత గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం లేదన్నారు. దుర్గా ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ఎం.సునోద్ తెలిపారు.

ప్రజారోగ్యమే సీఎం జగన్ ధ్యేయం

ఉండ్రాజవరం: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని సర్పంచ్ సాగి పద్మావతి అన్నారు. వెలగదుర్రు సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో ఉండ్రాజవరం పీహెచ్‌సీ వైద్యులు ఉషాదేవి, దేవిశ్రీ, ఆఫీజ్ షరీఫ్ పాల్గొని సుమారు 198 మందిని పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఎం.సుబ్రహ్మణ్యం, కార్యదర్శి చాంద్ బీబీ, హెల్త్ అసిస్టెంట్ కాపా నాగరాజు, చిరంజీవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.